నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 14(ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో చెట్లకొమ్మల తొలగింపు కోసం మంగళవారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-2, వసంతనగర్‌లలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు.. గోకుల్ ప్లాట్స్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్ఈ చిన్నారెడ్డి

ప్రజావాణికి తొమ్మిది ఫిర్యాదులు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 14(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి తొమ్మిది ఫిర్యాదులు అందాయి. ఇంజనీరింగ్ విభాగానికి వచ్చిన ఆరు ఫిర్యాదులను ఎస్ఈ చిన్నారెడ్డి స్వీకరించి పరిష్కారానికి హామీ ఇచ్చారు. టౌన్‌ప్లానింగ్‌కు రెండు, ఎలక్ట్రికల్ విభాగానికి ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా.. వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత సర్కిల్స్ అధికారులకు జోనల్ అధికారులు సూచించారు.

నిమ్స్‌లో యువకుడికి అరుదైన సర్జరీ

హైదరాబాద్ సిటీ, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఊపిరితిత్తుల ధమనులో రక్తం గడ్డకట్టుకుపోయి అధిక రక్తపోటుకు దారితీసిన ఓ యువకుడికి నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) వైద్యులు అరుదైన సర్జరీ నిర్వహించి ప్రాణాపాయ పరిస్థితి నుంచి రక్షించారు. సిద్దిపేట జిల్లా కోహెడ్ మండలంలోని కాచాపూర్ గ్రామనికి చెందిన రాచకొండ శివప్రసాద్‌రావు 30 దీర్ఘకాలిక థ్రోంబోఎంబాలిక్ పల్మనరీ హైపర్‌టెన్షన్ (సీటీఈపీహెచ్), తీవ్రమైన ట్రైక్రస్పిడ్ రెగర్జిటేషన్‌తో ఇబ్బంది పడుతున్నాడు. ఈ నెల 2న అతనికి నిమ్స్‌లో సంక్లిష్ట పల్మనరీ ఎండార్టెరెక్టమీ, ట్రైక్రస్పిడ్ వాల్వ్ మరమ్మతును కార్డియో థొరాసిక్ సర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ అమరేష్ నేతృత్వంలో అదనపు ప్రొఫెసర్ డాక్టర్ సూర్య సత్య గోపాల్ విజయవంతంగా చేశారు. రోగి పూర్తిగా కొలుకున్నాడని, మంగళవారం డిశ్చార్జ్ చేయనున్నట్లు వైద్యులు వివరించారు. ఆరు లక్షల రూపాయలకు పైగా ఖర్చయ్యే ఈ శస్త్ర చికిత్సలను తెలంగాణ ప్రభుత్వ సహకారంతో పూర్తిగా ఉచితంగా నిర్వహించామని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప తెలిపారు.

● అమ్మవారి దర్శనం



సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంటన కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు తూము వేణు, అరుణ్ గౌడ్, బాల తదితరులు ఉన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, జూలై 14(ఆంధ్రజ్యోతి)

ఆషాఢం ఆఫర్లతో ట్రాఫిక్ ఇక్కట్లు

- కొనుగోలుదారులతో కిక్కిరిసిపోతున్న షాపింగ్ మాల్స్
- కేపీహెచ్‌బీలో పార్కింగ్ సదుపాయం లేక వాహనదారుల అవస్థలు
- పట్టించుకోని ట్రాఫిక్ అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం ఆఫర్లతో బట్టల దుకాణాలకు జనం క్యూ కడుతున్నారు. కాలుతీసి కాలుపెట్టలేని పరిస్థితి నెలకొంది. నచ్చిన, మెచ్చిన దుస్తుల గురించి సేల్స్ మెన్స్, గర్ల్స్‌ను అడిగితే సమాధానం చెప్పే పరిస్థితి కూడా లేదు. గుట్టలుగుట్టలుగా పడేసిన దుస్తుల్లోంచి నచ్చిన వాటిని కొనుగోలు చేసుకోవడం తప్ప మరో అవకాశం లేదు. కేపీహెచ్‌బీ సర్వీసు రోడ్డుతో పాటు కేపీహెచ్‌బీ మెయిన్ రోడ్డు, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి వై జంక్షన్, హైదర్‌నగర్, నిజాంపేట్ రోడ్డు, ఉషాముళ్లపూడి కమాన్, బాగ్అమీర్, జేఎన్‌టీయూ టూ హైటెక్‌సిటీ మార్గంలోని షోరూమ్స్‌లో జనం రద్దీ బాగా పెరిగింది. వీటికి తోడు కూకట్‌పల్లి అశోకా వన్ మాల్, కేపీహెచ్‌బీలోని లులు మాల్, నెక్సస్ మాల్స్‌లో కూడా నేషనల్, ఇంటర్నేషనల్ బ్రాండ్స్‌పై ఇస్తున్న ఆఫర్లు ఆకట్టుకుంటున్నాయి. మాల్స్‌లో శుక్ర, శని, ఆదివారం మినహాయిస్తే పార్కింగ్‌కు ఎటువంటి ఇబ్బంది లేదు.

షోరూమ్‌ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు..

మాల్స్ వద్ద పరిస్థితి ఓకే గానీ ఇతర షోరూమ్స్‌లో కొన్నింటికి కారు పార్కింగ్ లేదు. టూ వీలర్స్ కూడా 50కి మించి పార్కింగ్‌లేని దుకాణాలు చాలానే ఉన్నాయి. దీంతో ఆయా దుకాణాల్లో భారీ ఆఫర్లు ఉన్నా జనం వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేసుకోవాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారు. కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల్లో షోరూమ్స్ వద్ద ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. చలాన్ల మీద పెట్టే శ్రద్ధ ఆయా దుకాణాల వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా నిర్వాహకులకు సూచించడంలో ఆసక్తి కనబర్చడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. సాయంత్రం 6 గంటలు అయిదంటే చాలు కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పీఎస్‌ల పరిధిలోని సర్వీస్ రోడ్లన్నీ పార్కింగ్‌తో నిండిపోతున్నాయి. కెమెరాలు తీసుకొని చలాన్ల కోసం క్లిక్‌మనిపించడంలో మాత్రం ముందుటున్న పోలీసులకు.. పార్కింగ్ స్థలం చూపించాల్సిన దుకాణదారులకు మాత్రం చలాన్లు కాదు కదా.. కనీసం వార్నింగ్ ఇచ్చే వారే లేరు. ఆమ్యామ్యాలు పుచ్చుకొని షోరూమ్ నిర్వాహకులకు పోలీసులు అండగా నిలుస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నెల 25వ తేదీ వరకు ఈ ఆఫర్లు ఉండటంతో ఆయా షోరూమ్స్, షాపింగ్ మాల్స్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కేపీహెచ్‌బీ సర్వీస్ రోడ్డులోని ఓ షోరూంలో కొనుగోలుదారుల రద్దీ



ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

కమలమ్మ కాలనీలో ఫలహార బండి ఊరేగింపు

హైదర్‌నగర్, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ కమలమ్మ కాలనీలో ఆదివారం రాత్రి బోనాల సందర్భంగా పాండుగౌడ్ ఆధ్వర్యంలో ఫలహారపు బండి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై ఊరేగింపును ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌నాయక్, పోశెట్టిగౌడ్, అశోక్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గాంధీనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానికులు పోశెట్టిగౌడ్, ప్రభాకర్, మల్లేశ్, సదానంద్‌గౌడ్, ప్రకాశ్, రమాదేవి, చారి, శివ, శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీసీల ధర్నాను విజయవంతం చేయండి

కూకట్‌పల్లి, జూలై 14(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీల ధర్నా కార్యక్రమానికి కూకట్‌పల్లి శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు అభినందన..

నాసా పరిశోధన కేంద్రానికి వెళ్లి వచ్చిన విద్యార్థులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సర్దార్‌పటేల్‌నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సాయిలహరిక, సాయిస్వరూప్ ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నానాటి నుంచి విద్యార్థులకు సాంకేతికతపై అవగాహన కల్పించాలన్నారు. భవిష్యత్‌లో అంతరిక్ష పరిశోధనలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున విద్యార్థులకు వైజ్ఞానిక యాత్రలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



విద్యార్థులతో కలిసి ధర్నా చేస్తున్న ఎంపీ ఆర్ కృష్ణయ్య తదితరులు

గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచండి

- ఎంపీ ఆర్.కృష్ణయ్య

కార్వాన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): బీసీ గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచాలని బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మాసాబ్‌ట్యాంక్ సంక్షేమ భవన్ ముందు పలువురు గురుకుల పాఠశాలల విద్యార్థులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ గురుకుల పాఠశాలలకు అదనంగా 119 బీసీ గురుకులాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత గురుకులలో వసతి సౌకర్యం ఉన్నచోట 5 నుంచి 8వ తరగతులలో అదనపు సెక్షన్‌లను ప్రారంభించాలని ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికీ గురుకుల సీట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.అంజి, బి. వెంకట్, అరవింద్‌స్వామి, శివ, కౌషిక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెండింగ్ ఫీజు బకాయిలు రూ.6వేల కోట్లు విడుదల చేయాలని కోరుతూ సీఎస్ రామకృష్ణరావుకు కృష్ణయ్య వినతి ప్రతం అందజేశారు.

పుష్పగిరి పీఠంలో పండుగల తేదీలపై సమావేశం

కూకట్‌పల్లి, జూలై 14(ఆంధ్రజ్యోతి): పుష్పగిరి పీఠంలో నిర్వహించిన విద్వ త్ సమావేశానికి 100 మంది పండితులు, 30 మంది సిద్ధాంతులు హాజరైనట్లు కూకట్‌పల్లి సిద్ధాంతి తూండ్ల కమలాకర్ శర్మ తెలిపారు. సోమవారం బేగంపేటలోని పుష్పగిరి పీఠంలో రాబోయే సంవత్సరంలో వచ్చే పండుగల గురించి చర్చించారు. ఈ సందర్భంగా పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతి శర్మ కమలాకర్‌ను అభినందించి సత్కరించారు.



కమలాకర్ శర్మను సత్కరిస్తున్న విద్యాశంకర భారతి

వీధి దీపాలను ఏర్పాటు చేయండి

అల్లాపూర్, జూలై 14(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం ఫిర్యాదు చేశారు. డివిజన్‌లోని పలు కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదని, మరికొన్ని ప్రదేశాల్లో అసలు లేవన్నారు. ఆయా ప్రదేశాల్లో కొత్తవి ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో డీసీకి వినతిపత్రం ఇచ్చారు. డివిజన్‌లోని పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి వచ్చిన ఆమె మూసాపేట్ సర్కిల్ డీసీ ఇస్లావత్‌కు సమస్యలు విన్నవించారు. వీధుల్లో విద్యుద్దీపాలు లేక రాత్రిళ్లు చీకట్లు అలముకుంటున్నాయని, వాహనదారులకు కష్టంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కందాడి రాంరెడ్డి, బొల్లు శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ సలీం, అస్లం, మల్లేశ్, నార్లపురం నాగరాజు, కృష్ణ, వెంకటరమణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఐటీఆర్‌సీఎల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు హిల్‌రిడ్జ్ విల్లాస్, టైమ్స్ హాస్పిటల్, గోపీచంద్ స్టేడియం ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాక్ ఎన్‌క్లేవ్, బ్రహ్మకుమారీస్, ఎస్ఎంఆర్ సింపని, గుడ్‌గవర్నెన్స్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జడ్సీ హేమంత్

ప్రజావాణికి 19 ఫిర్యాదులు

గచ్చిబౌలి, జూలై 14(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 19 ఫిర్యాదులు రాగా.. జోనల్ కార్యాలయానికి 4, శేరిలింగంపల్లి సర్కిల్‌లో 7, యూసఫ్‌గూడ సర్కిల్‌లో 3, చందానగర్ సర్కిల్‌లో 5 వినతులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలి

గచ్చిబౌలి, జూలై 14(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ వెస్ట్‌జోన్ పరిధిలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకురావాలని బీసీ ఫెడరేషన్ తెలంగాణ శేరిలింగంపల్లి అధ్యక్షుడు సాయన్నముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జోనల్ కమిషనర్ హేమంత్ బొర్కడేకు వినతి పత్రం అందజేశారు. శేరిలింగంపల్లి, తారానగర్‌లో ఉన్న శాఖ గ్రంథాలయాలు అధ్వాన స్థితిలో ఉన్నాయని, పాఠకులు గ్రంథాలయాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న కంప్యూటర్ యుగంలో గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేసి యువతకు ఉపయోగపడేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రంలో కోరారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో శాఖ గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వీధి దీపాలను ఏర్పాటు చేయండి

అల్లాపూర్, జూలై 14(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం ఫిర్యాదు చేశారు. డివిజన్‌లోని పలు కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదని, మరికొన్ని ప్రదేశాల్లో అసలు లేవన్నారు. ఆయా ప్రదేశాల్లో కొత్తవి ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో డీసీకి వినతిపత్రం ఇచ్చారు. డివిజన్‌లోని పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి వచ్చిన ఆమె మూసాపేట్ సర్కిల్ డీసీ ఇస్లావత్‌కు సమస్యలు విన్నవించారు. వీధుల్లో విద్యుద్దీపాలు లేక రాత్రిళ్లు చీకట్లు అలముకుంటున్నాయని, వాహనదారులకు కష్టంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కందాడి రాంరెడ్డి, బొల్లు శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ సలీం, అస్లం, మల్లేశ్, నార్లపురం నాగరాజు, కృష్ణ, వెంకటరమణ పాల్గొన్నారు.

నిమ్స్‌లో యువకుడికి అరుదైన సర్జరీ

హైదరాబాద్ సిటీ, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఊపిరితిత్తుల ధమనిలో రక్తం గడ్డకట్టుకుపోయి అధిక రక్తపోటుకు దారితీసిన ఓ యువకుడికి నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) వైద్యులు అరుదైన సర్జరీ నిర్వహించి ప్రాణాపాయ పరిస్థితి నుంచి రక్షించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన రాచకొండ శివప్రసాద్‌రావు దీర్ఘకాలిక థ్రోంబోఎంబాలిక్ పల్మనరీ హైపర్‌టెన్షన్ (సీటీఈపీహెచ్), తీవ్రమైన ట్రైక్రస్పిడ్ రెగర్జిటేషన్‌తో ఇబ్బంది పడుతున్నాడు. ఈ నెల 2న అతనికి నిమ్స్‌లో సంక్లిష్ట పల్మనరీ ఎండార్టెరెక్టమీ, ట్రైక్రస్పిడ్ వాల్వ్ మరమ్మతును కార్డియో థొరాసిక్ సర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ అమరేష్ నేతృత్వంలో అదనపు ప్రొఫెసర్ డాక్టర్ సూర్య సత్య గోపాల్ విజయవంతంగా చేశారు. రోగి పూర్తిగా కొలుకున్నాడని, మంగళవారం డిశ్చార్జ్ చేయనున్నట్లు వైద్యులు వివరించారు. ఆరు లక్షల రూపాయలకు పైగా ఖర్చయ్యే ఈ శస్త్ర చికిత్సలను తెలంగాణ ప్రభుత్వ సహకారంతో పూర్తిగా ఉచితంగా నిర్వహించామని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప తెలిపారు.

కాంగ్రెస్‌తోనే కుత్బుల్లాపూర్ అభివృద్ధి

● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

గాజులరామారం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని రావినారాయణరెడ్డినగర్ ఫేజ్-2, దేవేందర్‌నగర్, బతుకమ్మబండలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లోని సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం రావినారాయణరెడ్డినగర్ ఫేజ్-2, దేవేందర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం నుంచి చౌరస్తా వరకు, బతుకమ్మబండలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్టు ఆయన తెలిపారు. పది సంవత్సరాల నుంచి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చిరెడ్డి, సాయిప్రసాద్, మురళి, మల్లేశ్, శివప్ప, రమేశ్, సంగయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దర్శనం



సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంటన కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు తూము వేణు, అరుణ్ గౌడ్, బాల తదితరులు ఉన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, జూలై 14(ఆంధ్రజ్యోతి)

ఆషాఢం ఆఫర్లతో ట్రాఫిక్ ఇక్కట్లు

● కొనుగోలుదారులతో కిక్కిరిసిపోతున్న షాపింగ్ మాల్స్
● కేపీహెచ్‌బీలో పార్కింగ్ సదుపాయం లేక వాహనదారుల అవస్థలు
● పట్టించుకోని ట్రాఫిక్ అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం ఆఫర్లతో బట్టల దుకాణాలకు జనం క్యూ కడుతున్నారు. కాలుతీసి కాలుపెట్టలేని పరిస్థితి నెలకొంది. నచ్చిన, మెచ్చిన దుస్తుల గురించి సేల్స్ మెన్స్, గర్ల్స్‌ను అడిగితే సమాధానం చెప్పే పరిస్థితి కూడా లేదు. గుట్టలుగుట్టలుగా పడేసిన దుస్తుల్లోంచి నచ్చిన వాటిని కొనుగోలు చేసుకోవడం తప్ప మరో అవకాశం లేదు. కేపీహెచ్‌బీ సర్వీసు రోడ్డుతో పాటు కేపీహెచ్‌బీ మెయిన్ రోడ్డు, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి వై జంక్షన్, హైదర్‌నగర్, నిజాంపేట్ రోడ్డు, ఉషాముళ్లపూడి కమాన్, బాగ్‌అమీర్, జేఎన్‌టీయూ టూ హైటెక్ సిటీ మార్గంలోని షోరూమ్స్‌లో జనం రద్దీ బాగా పెరిగింది. వీటికి తోడు కూకట్‌పల్లి అశోకా వన్ మాల్, కేపీహెచ్‌బీలోని లులు మాల్, నెక్సస్ మాల్స్‌లో కూడా నేషనల్, ఇంటర్నేషనల్ బ్రాండ్స్‌పై ఇస్తున్న ఆఫర్లు ఆకట్టుకుంటున్నాయి. మాల్స్‌లో శుక్ర, శని, ఆదివారం మినహాయిస్తే పార్కింగ్‌కు ఎటువంటి ఇబ్బంది లేదు.

షోరూమ్‌ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు..

మాల్స్ వద్ద పరిస్థితి ఓకే గానీ ఇతర షోరూమ్స్‌లో కొన్నింటికి కారు పార్కింగ్ లేదు. టూ వీలర్స్ కూడా 50కి మించి పార్కింగ్‌లేని దుకాణాలు చాలానే ఉన్నాయి. దీంతో ఆయా దుకాణాల్లో భారీ ఆఫర్లు ఉన్నా జనం వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేసుకోవాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారు. కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల్లో షోరూమ్స్ వద్ద ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ఛలాన్ల మీద పెట్టే శ్రద్ధ ఆయా దుకాణాల వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా నిర్వాహకులకు సూచించడంలో ఆసక్తి కనబర్చడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. సాయంత్రం 6 గంటలు అయిదంటే చాలు కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పీఎస్‌ల పరిధిలోని సర్వీస్ రోడ్లన్నీ పార్కింగ్‌తో నిండిపోతున్నాయి. కెమెరాలు తీసుకొని ఛలాన్ల కోసం క్లిక్‌మనిపించడంలో మాత్రం ముందుటున్న పోలీసులకు.. పార్కింగ్ స్థలం చూపించాల్సిన దుకాణదారులకు మాత్రం ఛలాన్లు కాదు కదా.. కనీసం వార్నింగ్ ఇచ్చే వారే లేరు. ఆమ్యామ్యాలు పుచ్చుకొని షోరూమ్ నిర్వాహకులకు పోలీసులు అండగా నిలుస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నెల 25వ తేదీ వరకు ఈ ఆఫర్లు ఉండటంతో ఆయా షోరూమ్స్, షాపింగ్ మాల్స్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


కేపీహెచ్‌బీ సర్వీస్ రోడ్డులోని ఓ షోరూంలో కొనుగోలుదారుల రద్దీ


ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

కమలమ్మ కాలనీలో ఫలహారబండి ఊరేగింపు

హైదర్‌నగర్, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ కమలమ్మ కాలనీలో ఆదివారం రాత్రి బోనాల సందర్భంగా పాండుగౌడ్ ఆధ్వర్యంలో ఫలహారపు బండి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై ఊరేగింపును ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌నాయక్, పోశెట్టిగౌడ్, అశోక్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గాంధీనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, ప్రభాకర్, మల్లేశ్, సదానంద్‌గౌడ్, ప్రకాశ్, రమాదేవి, చారి, శివ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

● ప్రాజెక్టు అధికారిపై జడ్సీకి ఫిర్యాదు చేసిన మహిళా సంఘాలు

గచ్చిబౌలి, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రకటిస్తుండగా, అందుకు విరుద్ధంగా శేరిలింగంపల్లి మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని సర్కిల్ పరిధిలోని మహిళలు ఆరోపిస్తున్నారు. మహిళా సంఘాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు చిరు వ్యాపారాలు, కాంట్రాక్ట్ పనుల అవకాశాలు కల్పిస్తుండగా శేరిలింగంపల్లి అధికారులు మహిళా సంఘాలకు ఉన్న ఆర్థిక మూలాలను అడ్డుకుంటున్నారని వాపోయారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో మహిళా సంఘాలకుమండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సరఫరా చేసే డ్రస్‌లను కుట్టే పనులు అప్పగించారు. రెండేళ్లుగా మహిళా సంఘాలు ఈ పనులు చేస్తూ విద్యార్థులకు డ్రస్‌లు అందజేస్తున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పనులు ఇవ్వకుండా ఇతర మండలాల మహిళలకు ఇవ్వడం పట్ల లింగంపల్లి మహిళా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. శేరిలింగంపల్లి ప్రాజెక్టు అధికారి నాగలక్ష్మి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం జడ్సీ హేమంత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.


జడ్సీని కలిసేందుకు వచ్చిన మహిళా సంఘాల సభ్యులు



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ మోటార్ మెహికల్ ఇన్‌స్పెక్టర్లు

మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బాధ్యతలు కీలకమైనవి

రాయదుర్గం, జూలై 14(ఆంధ్రజ్యోతి): మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బాధ్యతలు కీలకమైనవని, వారు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణలో కీలకపాత్ర పోషిస్తారని ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వరరావు పేర్కొన్నారు. రవాణా శాఖలో కొత్తగా నియమితులైన అసిస్టెంట్ మోటార్ మెహికల్ ఇన్‌స్పెక్టర్ల కోసం నిర్వహించే 14 రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామేశ్వరరావు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా పని చేయాలన్నారు. డ్రైవింగ్ టెస్టుల నిర్వహణ, వాహనాల నమోదు తనిఖీలు, కొత్త వాహనాల నమోదు, వాహనాల రికార్డుల నిర్వహణ బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. మేడ్చల్ జిల్లా రవాణా అధికారి రఘునందన్‌గౌడ్ మాట్లాడుతూ.. రవాణా చట్టాలకు వ్యతిరేకంగా ఉన్న వాహనాలను తనిఖీ చేయడం, జరిమానాలు వేయడం, కేసులు నమోదు చేయడం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రధాన బాధ్యతలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మెహికిల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

బీసీల ధర్నాను విజయవంతం చేయండి

కూకట్‌పల్లి, జూలై 14(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీల ధర్నా కార్యక్రమానికి కూకట్‌పల్లి శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు అభినందన..

నాసా పరిశోధన కేంద్రానికి వెళ్లి వచ్చిన విద్యార్థులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సర్దార్‌పటేల్‌నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సాయిల హరిక, సాయిస్వరూప్ ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నానాటి నుంచి విద్యార్థులకు సాంకేతికతపై అవగాహన కల్పించాలన్నారు. భవిష్యత్‌లో అంతరిక్ష పరిశోధనలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున విద్యార్థులకు వైజ్ఞానిక యాత్రలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి

ప్రజావాణి దరఖాస్తులపై దృష్టి సారించాలి

● అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి

హైదరాబాద్ సిటీ, జూలై 14(ఆంధ్రజ్యోతి): ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముకుందరెడ్డి మాట్లాడుతూ.. తమ శాఖలకు వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పరిష్కరించిన వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలని 52 మంది, రెవెన్యూ సమస్యలపై 15, పింఛన్ల కోసం 24, ఇతర శాఖలకు 38 మంది దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కదిరవన్, హైదరాబాద్ ఆర్డీఓ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచాలి

● ఎంపీ ఆర్ కృష్ణయ్య

కార్వాన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): బీసీ గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచాలని బీసీ సంక్షేమ శాఖ జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం మాసాబ్‌ట్యాంక్ సంక్షేమ భవన్ ముందు పలువురు గురుకుల పాఠశాలల విద్యార్థులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ గురుకుల పాఠశాలలకు అదనంగా 119 బీసీ గురుకులాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత గురుకులలో వసతి సౌకర్యం ఉన్నచోట 5 నుంచి 8వ తరగతులలో అదనపు సెక్షన్‌లను ప్రారంభించాలని ఆయన సూచించారు. దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికీ గురుకుల సీట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ ఫీజు బకాయిలు రూ.6వేల కోట్లు విడుదల చేయాలని కోరుతూ సీఎస్ రామకృష్ణరావుకు కృష్ణయ్య వినతి ప్రతం అందజేశారు.


విద్యార్థులతో కలిసి ధర్నా చేస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

రాజస్థాన్ నుంచి నగరానికి హెరాయిన్

● బేగంబజార్‌లో విక్రయిస్తున్న స్మగ్లర్
● ఆటకట్టించిన ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు
● రూ.3 లక్షల విలువైన సరుకు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా హెరాయిన్ రవాణా చేసి నగరంలో గుట్టుగా విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర స్మగ్లర్ ఆటకట్టించారు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీఎఫ్ పోలీసులు. నిందితుడిని అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు. అతని వద్ద రూ. 3లక్షల విలువైన 17 గ్రాముల హెరాయిన్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన స్మగ్లర్ ప్రధాన్ గుజ్జర్ గత కొంతకాలంగా నగరానికి హెరాయిన్ సరఫరా చేస్తున్నాడు. డ్రగ్స్‌తో రహస్యంగా నగరానికి వచ్చి కస్టమర్స్‌కు గుట్టుగా విక్రయించి సొమ్ము చేసుకొని వెళ్లిపోతున్నాడు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిఘా పెట్టారు. డీటీఎఫ్ సీఐ సౌజన్య ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన టీమ్ బగ్గ వైన్స్ సమీపంలో హెరాయిన్ విక్రయించడానికి కస్టమర్స్ కోసం ఎదురు చూస్తున్న నిందితుడు ప్రధాన్ గుజ్జర్‌ను పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న 17 గ్రాముల హెరాయిన్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. బేగంబజార్ పరిధిలో ఉండే బడా బాబులకు ఈ డ్రగ్స్‌ను విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. స్వాధీనం చేసుకున్న హెరాయిన్ విలువ రూ. 3లక్షలు ఉంటుందని ఏఈఎస్ శ్రీనివాసరావు తెలిపారు. హెరాయిన్ పట్టుకున్న టీమ్ సీఐ సౌజన్యతోపాటు ఎస్సైలు శివ కృష్ణ, వెంకటేష్, సత్యనారాయణ, రాజు రవి, శిల్ప, సునీతను డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెంట్ పంచాక్షరి అభినందించారు. స్వాధీనం చేసుకున్న హెరాయిన్‌ను, అరెస్టు చేసిన స్మగ్లర్‌ను నారాయణగూడ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.


హెరాయిన్‌తో పట్టుబడ్డ స్మగ్లర్, చిత్రంలో స్వాధీనం చేసుకున్న హెరాయిన్



కమలాకర్ శర్మను సత్కరిస్తున్న విద్యాశంకర భారతి

పుష్పగిరి పీఠంలో పండుగల తేదీలపై సమావేశం

కూకట్‌పల్లి, జూలై 14(ఆంధ్రజ్యోతి): పుష్పగిరి పీఠంలో నిర్వహించిన విద్వత్ సమావేశానికి 100 మంది పండితులు, 30 మంది సిద్ధాంతులు హాజరైనట్లు కూకట్‌పల్లి సిద్ధాంతి తూండ్ల కమలాకర్ శర్మ తెలిపారు. సోమవారం బేగంపేటలోని పుష్పగిరి పీఠంలో రాబోయే సంవత్సరంలో వచ్చే పండుగల గురించి చర్చించారు. ఈ సందర్భంగా పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతి శర్మ కమలాకర్‌ను అభినందించి సత్కరించారు.

17 నుంచి ఏఐ టెక్నాలజీ భారత్ ఉత్సవాలు


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిటీ చైర్మన్ డాక్టర్ సీవీ మహేష్‌కుమార్, డాక్టర్ రాజన్ తదితరులు

పంజాగుట్ట, జూలై 14(ఆంధ్రజ్యోతి): భారతదేశంలో శరవేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీపై యువతకు అవగాహన కల్పించేందుకు నగరంలో ఈ నెల 17 నుంచి మూడు రోజుల పాటు ఏఐ భారత్ ఉత్సవ్- 2025 నిర్వహిస్తున్నట్లు సమావేశాల కమిటీ చైర్మన్ డాక్టర్ సీవీ మహేష్ కుమార్ తెలిపారు. ఈ నెల 17న గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో, 18న గచ్చిబౌలిలోని డ్రాప్ అవుట్ స్టార్టప్ కేంద్రంలో, 19న మేడ్చల్ కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐ భారత్ ఉత్సవ్- 2025 నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన వివరించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పెంటాగ్రామ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, శాస్త్రవేత్త డాక్టర్ ఇ.జి.రాజన్, టోగుల్ నౌ సీఈఓ రఘు బొడ్డు, సీఎంఆర్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ అభినవ్ చామకూర, ఐ స్టాండ్ ఫర్ వారియర్స్ వైస్ చైర్మన్ శిరీష ఇంటూరు, వెంచర్ కాపిటలిస్ట్ పురు మాల్వేరి ఏంజెల్స్‌లతో కలిసి ఏఐ భారత్ ఉత్సవ్-2025 పోస్టరును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక భారతావనికి ఏఐ టెక్నాలజీ ఒక ఆయువు పట్టు అని, భవిష్యత్‌లో ఏఐ టెక్నాలజీ అన్ని రంగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరుగనున్న సదస్సులో డీఆర్‌డీఓ పూర్వ చైర్మన్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, ఫ్యూచురా ఎండీ డెరిక్ జోన్స్, భారత మహిళా క్రికెటర్ అనుషారెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఏఐ భారత్ ఉత్సవ్‌లో ఉచితంగా పాల్గొనవచ్చని, ముందుగా www.gaai.biz వెబ్ సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పేట్ బషీరాబాద్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): పేట్ బషీరాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలో సాంకేతిక మరమ్మతుల కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏఈ జ్ఞానేశ్వర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయిబాబానగర్, వాజ్‌పాయినగర్, పద్మానగర్ ఫేజ్-2, నాగులకుంట, ఎంఎన్‌రెడ్డినగర్ ఫేజ్-2, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బ్యాంక్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, వెంకటేశ్వరకాలనీ, ఎంఎన్‌రెడ్డినగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.


స్థానికులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

కాంగ్రెస్‌తోనే కుత్బుల్లాపూర్ అభివృద్ధి

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

గాజులరామారం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని రావినారాయణరెడ్డినగర్ ఫేజ్-2, దేవేందర్‌నగర్, బతుకమ్మబండలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం రావినారాయణరెడ్డినగర్ ఫేజ్-2, దేవేందర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం నుంచి చౌరస్తా వరకు, బతుకమ్మబండలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్టు ఆయన తెలిపారు. పది సంవత్సరాల నుంచి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి సమస్యలను పరిష్కరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చిరెడ్డి, సాయిప్రసాద్, మురళి, మల్లేశ్, శివప్ప, రమేశ్, సంగయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


ఆలయ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ కృష్ణ

ఆలయ పరిరక్షణ అందరి బాధ్యత: ఎస్ఐ కృష్ణ

గాజులరామారం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): దేవాలయ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని సూరారం ఎస్ఐ కృష్ణ ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులకు సూచించారు. గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్‌లోని శివాలయంలో ఈ నెల 9న గుర్తు తెలియని దుండగులు విగ్రహాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలతో దేవాలయ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయంలో సీసీ కెమెరాలను బాగు చేయాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా కనీస ఏర్పాట్లను చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాంజీ, హరి, బిట్టు, శివానంద్, సాయిబాబా, శేషు, తదితరులు పాల్గొన్నారు.


శిల్పా పార్కులో మొక్కలు నాటి, నీళ్లు పోస్తున్న మున్సిపల్ సిబ్బంది

పరిసరాల శుభ్రత పాటించాలి

- మున్సిపల్ సిబ్బంది

నిజాంపేట్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత శుభ్రతతో పాటు ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని నిజాంపేట్ మున్సిపల్ సిబ్బంది ప్రజలకు సూచించారు. వంద రోజుల తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా సోమవారం నిజాంపేట్ కార్పొరేషన్‌లోని 10, 11 వార్డుల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టారు. పాత టైర్లు, కొబ్బరికాయలు తదితర వాటిని పరిశీలించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు అధికారులు వివరించారు. అనంతరం 3వ వార్డులోని శిల్పా పార్కులో చెట్లు నాటే కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులేరీ..?


జీడిమెట్లలోని టీజీఐఐసీ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. సోమవారం ఉదయం 10.45 గంటలైనా అధికారులు కార్యాలయానికి రాలేదు. దీంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
- జీడిమెట్ల, ఆంధ్రజ్యోతి


ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

కమలమ్మ కాలనీలో ఫలహారబండి ఊరేగింపు

హైదర్‌నగర్, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ కమలమ్మ కాలనీలో ఆదివారం రాత్రి బోనాల సందర్భంగా పాండుగౌడ్ ఆధ్వర్యంలో ఫలహారపు బండి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై ఊరేగింపును ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌నాయక్, అశోక్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం..

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గాంధీనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానికులు పోశెట్టిగౌడ్, ప్రభాకర్, మల్లేశ్, సదానంద్‌గౌడ్, ప్రకాశ్, రమాదేవి, చారి, శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి ప్రతిబంధకాలు..!

- ప్రభుత్వ స్థలంలో కబ్జాదారుల పాగా
- కాంగ్రెస్ నాయకుడి మద్దతు?
- అర్ధాంతరంగా నిలిచిన ట్రైబల్ ఎస్సీ వెల్ఫేర్ ప్రహరీ నిర్మాణం


ట్రైబల్ ఎస్సీ వెల్ఫేర్‌కు కేటాయించిన స్థలంలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణం


ప్రధాన రోడ్డును ఆక్రమించి ప్రభుత్వ స్థలంలో వెలిసిన షెడ్లు, డబ్బాలు

దుండిగల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): దుండిగల్‌లో పేద విద్యార్థులకు వసతి కల్పించేందుకు ప్రభుత్వానికి చెందిన ఎస్సీ, ట్రైబల్ వెల్ఫేర్ సంస్థ నిర్మించనున్న భవనాల నిర్మాణం ప్రారంభంలోనే అడ్డంకులకు గురవుతోంది. భవన నిర్మాణానికి అవసరమైన ప్రహరీ గోడ పనులు ప్రారంభమైన కొన్ని రోజులకే కొందరు వ్యక్తుల ప్రతిఘటనతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. నిర్మాణం జరుగుతున్న స్థలం ప్రభుత్వానికి చెందినదే అయినప్పటికీ, కొంతమంది వ్యక్తులు దానిపై తమ హక్కులు ఉన్నట్లు చెబుతూ పనులపై అభ్యంతరం చెబుతున్నారు. దీనికి కొందరు కాంగ్రెస్ నాయకులు, మండల అధికారులు సహకరిస్తున్నట్టు సమాచారం. అధికార పార్టీ నేతల ఒత్తిడితోనే ప్రహరీ నిర్మాణ పనులు నిలిచినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ప్రహరీ నిర్మాణానికి అడ్డంకులు..!

దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ మండలంలోని దొమ్మర పోచంపల్లి గ్రామంలో సర్వేనెం. 120/11లో పేద విద్యార్థుల వసతి కోసం 2.20 ఎకరాల్లో మూడు పీజీ భవనాలు నిర్మించనున్నారు. అందులో ఒకటి బాలికల కోసం కాగా.. రెండు బాలుర హాస్టల్స్. వీటి నిర్మాణం కోసం రెండు నెలల క్రితం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ట్రైబల్, ఎస్సీ వెల్ఫేర్ సంస్థకు ఈ స్థలాన్ని అధికారులు కేటాయించారు. స్థలాన్ని కేటాయించిన వెంటనే సర్వే నిర్వహించారు. ఆ సమయంలో కబ్జాదారులు అడ్డుపడినా సమస్యను అధిగమించి అధికారులు ప్రహరీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆ స్థలానికి ఒక వైపు గండి మైసమ్మ టూ మేడ్చల్ వైపుకు వెళ్లే ప్రధాన రోడ్డు ఉంటుంది. ఈ ప్రాంతంలో పది మంది దాదాపు 15వందల గజాల స్థలాన్ని ఇరవై సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి వదిలేశారు. ప్రస్తుతం ట్రైబల్ ఎస్సీ వెల్ఫేర్ స్థలానికి ప్రహరీ నిర్మాణం జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న వారు ఏకమై, తమ స్థలం వరకు వదిలేసి, అవతల నుంచి ప్రహరీని నిర్మించుకోవాలని అధికారులపై ఒత్తిడి పెంచారు. దీనికి స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారం కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలిసి పలుమార్లు వినతి పత్రాలు కూడా ఇచ్చినట్టు సమాచారం. వాస్తవంగా ఈ నంబరులో ఉన్న భూమి మొత్తం అసైన్డ్ భూమి. ప్రభుత్వానికి అవసరమైనప్పుడు సమాచారం ఇవ్వకుండానే స్వాధీనం చేసుకునే అధికారం ఉంటుంది. ట్రైబల్, ఎస్సీ వెల్ఫేర్ భవనం కోసం ఈ స్థలాన్ని గతంలోనే అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాతనే భూమిని సర్వే చేసి, ట్రైబల్ ఎస్సీ వెల్ఫేర్ సంస్థకు అప్పగించారు.


ఆగిపోయిన ప్రహరీ నిర్మాణ పనులు

షెట్టర్ నిర్మాణానికి స్లాబ్...

ట్రైబల్, ఎస్సీ వెల్ఫేర్ భవనం నిర్మిస్తున్న స్థలం తమదే అంటూ ఆ ప్రధాన రహదారిలో ఉన్న 9 మంది అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అంతే కాకుండా ఆ స్థలంలో ఓ వ్యక్తి భవనం నిర్మించి, దాని వెనకాల మరో రెండు షాపులను నిర్మించాడు. వారం రోజుల క్రితం మరి కొంత స్థలాన్ని ఆక్రమించి ఏకంగా షెట్టర్ నిర్మాణం చేయడానికి స్లాబ్ కూడా వేశాడు. కబ్జాదారుడికి తహసీల్దార్ వంత పాడుతూ, అది తమ పరిధి కాదంటూ దాట వేస్తున్నాడు. అధికారులంతా కబ్జాదారుల వైపే మొగ్గుచూపుతున్నారని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో సర్వే ప్రకారం కాకుండా దాన్ని మార్చి కొంత వెనక్కి జరిపి నిర్మించాలనే ఉద్దేశ్యంతోనే ప్రహరీ నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపినట్లు తెలుస్తుంది. ఈ విషయంపై మేడ్చల్ జిల్లా ట్రైబల్ ఎస్సీ వెల్ఫేర్ సంస్థ అధికారులను వివరణ కోరగా.. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పనులు కొనసాగిస్తామంటున్నారు. ఇదిలా ఉండగా.. కబ్జాదారులు మాత్రం తమకు అనుకూలంగానే న్యూ సర్వే జరిగిందని, ప్రధాన రోడ్డుకు ఉన్న తమ ప్లాట్లకు ఢోకా లేదని బాహాటంగా చెప్పుకుంటున్నారు.

త్వరలోనే ట్రైబల్ వెల్ఫేర్ భవనం

మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ, దుండిగల్ మండలంలో ప్రభుత్వం నిర్మించ తలపెట్టి ట్రైబల్ ఎస్సీ వెల్ఫేర్ భవన నిర్మాణం కోసం ముందుగా స్థలం చుట్టూ మొదలైన ప్రహరీ పనులు ఆగిపోయిన మాట వాస్తవం. సర్వే నంబర్ 120/11లో 2.20 ఎకరాల్లో నిర్మించే మూడు భవనాలు పేద పిల్లలకు ఉపయోగపడతాయి. ప్రస్తుతం రూ.50 లక్షలతో ప్రహరీ పనులు మొదలయ్యాయి. కొన్ని కారణాల వల్ల మధ్యలో ఆగినాయి. తిరిగి ఈ మంగళవారం నుంచి కొనసాగుతాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం నుంచి పనులు మొదలుపెడతాం. ప్రభుత్వం భవనాలకు నిధులు కేటాయిస్తే త్వరలో పూర్తి చేస్తాం.

- పద్మజ, మేడ్చల్ జిల్లా ట్రైబల్, ఎస్సీ వెల్ఫేర్ సంస్థ నిర్వాహకులు

ప్రజావాణి దరఖాస్తులపై దృష్టి సారించాలి

- అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి

హైదరాబాద్ సిటీ, జూలై 14(ఆంధ్రజ్యోతి): ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముకుందరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పరిష్కరించిన వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం 52 మంది, రెవెన్యూ సమస్యలపై 15, పింఛన్ల కోసం 24, ఇతర శాఖలకు 38 మంది దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కదిరవన్, హైదరాబాద్ ఆర్డీఓ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో..

కుత్బుల్లాపూర్: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి అధికారులను ఆదేశించారు. గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి 19 ఫిర్యాదులు అందాయని చెప్పారు. సర్కిల్ ఉపకమిషనర్ నర్సింహ, సిబ్బంది పాల్గొన్నారు.


దరఖాస్తుదారురాలితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి

దుండిగల్: బౌరంపేట గ్రామంలోని 166రు సర్వే నంబరులో ప్రభుత్వ భూమిని ఆక్రమించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన వారిపై, వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీశ్ ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు అరుణరావు, ఈశ్వర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచండి: ఆర్.కృష్ణయ్య

కార్వాన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): బీసీ గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాసాబ్‌ట్యాంక్ సంక్షేమ భవన్ ముందు పలువురు గురుకుల పాఠశాలల విద్యార్థులతో కలిసి సోమవారం ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ అదనంగా 119 బీసీ గురుకులాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత గురుకులలో వసతి సౌకర్యం ఉన్న చోట 5 నుంచి 8వ తరగతులలో అదనపు సెక్షన్‌లను ప్రారంభించాలని ఆయన సూచించారు. దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికీ గురుకుల సీట్లు ఇవ్వాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. అలాగే, పెండింగ్ ఫీజు బకాయిలు రూ.6వేల కోట్లు విడుదల చేయాలని కోరుతూ సీఎస్ రామకృష్ణరావుకు కృష్ణయ్య వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజి, వెంకట్, అరవింద్‌స్వామి, శివ, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో కలిసి ధర్నా చేస్తున్న కృష్ణయ్య

బీసీల ధర్నాను విజయవంతం చేయండి

కూకట్‌పల్లి, జూలై 14(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీల ధర్నా కార్యక్రమానికి కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గుర్తు చేశారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

విద్యార్థులకు అభినందన..

నాసా పరిశోధన కేంద్రానికి వెళ్లి వచ్చిన విద్యార్థులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సర్దార్‌పటేల్‌నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సాయిలహరిక, సాయిస్వరూప్ ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నానాటి నుంచి విద్యార్థులకు సాంకేతికతపై అవగాహన కల్పించాలన్నారు. భవిష్యత్‌లో అంతరిక్ష పరిశోధనలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున విద్యార్థులకు వైజ్ఞానిక యాత్రలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు.

17 నుంచి ఏఐ టెక్నాలజీ భారత్ ఉత్సవాలు

పంజాగుట్ట, జూలై 14 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో శరవేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీపై యువతకు అవగాహన కల్పించేందుకు నగరంలో ఈ నెల 17 నుంచి మూడు రోజుల పాటు ఏఐ భారత్ ఉత్సవ్- 2025 నిర్వహిస్తున్నట్లు సమావేశాల కమిటీ చైర్మన్ డాక్టర్ సీవీ మహేష్ కుమార్ తెలిపారు. ఈ నెల 17న గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో, 18న గచ్చిబౌలిలోని డ్రాప్ అవుట్ స్టార్టప్ కేంద్రంలో, 19న మేడ్చల్ కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐ భారత్ ఉత్సవ్- 2025 నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన వివరించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పెంటాగ్రామ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, శాస్త్రవేత్త డాక్టర్ ఇ.జి.రాజన్, టోగుల్ నౌ సీఈఓ రఘు బొడ్డు, సీఎంఆర్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ అభినవ్ చామకూర, ఐ స్టాండ్ ఫర్ వారియర్స్ వైస్ చైర్మన్ శిరీష ఇంటూరు, వెంచర్ కాపిటలిస్ట్ పురు మాల్వేరి ఏంజెల్స్‌లతో కలిసి ఏఐ భారత్ ఉత్సవ్- 2025 పోస్టరును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక భారతావనికి ఏఐ టెక్నాలజీ ఒక ఆయువు పట్టు అని, భవిష్యత్‌లో ఏఐ టెక్నాలజీ అన్ని రంగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరుగనున్న సదస్సులో డీఆర్‌డీఓ పూర్వ చైర్మన్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, ఫ్యూచురా ఎండీ డెరిక్ జోన్, భారత మహిళా టీమ్ క్రికెటర్ అనుషారెడ్డి, తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఏఐ భారత్ ఉత్సవ్‌లో ఉచితంగా పాల్గొనవచ్చని, అయితే ముందుగా WWW.GAAI.BIZ వెబ్ సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని మహేష్ కుమార్ సూచించారు.


ఏఐ భారత్ ఉత్సవ్-2025 పోస్టరును ఆవిష్కరిస్తున్న కమిటీ చైర్మన్ డా. సీవీ మహేష్ కుమార్

కార్మికుడి మృతి

జీడిమెట్ల, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు రేకుల షెడ్ పై నుంచి పడి కార్మికుడు మృతి చెందిన సంఘటన జీడిమెట్ల పారిశ్రామికవాడలో జరిగింది. సాయిబాబానగర్ హమీద్‌బస్తీకి చెందిన ఎస్‌కె.అన్సారీ(29) అనే కార్మికుడు సోమవారం జగదాంబా ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పాత రేకులు తొలగించి కొత్త రేకులు వేస్తున్నాడు. ఈ క్రమంలో మధ్యాహ్నం 3 గంటల సమయంలో ప్రమాదవశాత్తు రేకుల షెడ్డు పై నుంచి జారిపడి మృతి చెందాడు. జీడిమెట్ల పోలీసులు కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తీసుకెళ్లారు.


గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

దుండిగల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధి గండిమైసమ్మ చౌరస్తాలోని యూనివర్సల్ బేకరి ఎదురుగా ఉన్న పాన్ షాపులో సోమవారం పోలీసులు సోదాలు నిర్వహించారు. సుమారు రూ. వెయ్యి విలువ చేసే గుట్కా ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత గుట్కాతో పాటు ప్రజలకు హాని కలిగించే వస్తువులను విక్రయించే వారిపై కేసులు నమోదు చేస్తామని దుండిగల్ సీఐ సతీష్ హెచ్చరించారు.

నిమ్స్‌లో యువకుడికి అరుదైన సర్జరీ

హైదరాబాద్ సిటీ, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఊపిరితిత్తుల ధమనిలో రక్తం గడ్డకట్టి అధిక రక్తపోటుకు దారి తీసిన ఓ యువకుడికి నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) వైద్యులు అరుదైన సర్జరీ నిర్వహించి ప్రాణాపాయ పరిస్థితి నుంచి రక్షించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన రాచకొండ శివప్రసాద్‌రావు 30 దీర్ఘకాలిక థ్రోంబో ఎంబాలిక్ పల్మనరీ హైపర్‌టెన్షన్ (సీటీఈపీహెచ్), తీవ్రమైన ట్రైక్రస్పిడ్ రెగర్జిటేషన్‌తో ఇబ్బంది పడుతున్నాడు. ఈ నెల 2న అతనికి నిమ్స్‌లో సంక్లిష్ట పల్మనరీ ఎండార్టెరెక్టమీ, ట్రైక్రస్పిడ్ వాల్వ్ మరమ్మతును కార్డియో థొరాసిక్ సర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ అమరేష్ నేతృత్వంలో అదనపు ప్రొఫెసర్ డాక్టర్ సూర్య సత్య గోపాల్ విజయవంతంగా చేశారు. రోగి పూర్తిగా కొలుకున్నాడని, మంగళవారం డిశ్చార్జ్ చేయనున్నట్లు వైద్యులు వివరించారు. ఆరు లక్షల రూపాయలకు పైగా ఖర్చయ్యే ఈ శస్త్ర చికిత్సలను తెలంగాణ ప్రభుత్వ సహకారంతో పూర్తిగా ఉచితంగా నిర్వహించామని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప తెలిపారు.

రాజస్థాన్ నుంచి నగరానికి హెరాయిన్

- బేగంబజార్‌లో విక్రయిస్తున్న స్మగ్లర్
- ఆటకట్టించిన ఎక్సైజ్ ఎస్టీఎఫ్ పోలీసులు
- రూ. 3 లక్షల విలువైన సరుకు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా హెరాయిన్ రవాణా చేసి నగరంలో గుట్టుగా విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర స్మగ్లర్ ఆటకట్టించారు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీఎఫ్ పోలీసులు. నిందితుడిని అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు. అతని వద్ద రూ. 3లక్షల విలువైన 17 గ్రాముల హెరాయిన్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన స్మగ్లర్ ప్రధాన్ గుజ్జర్ కొంతకాలంగా నగరానికి హెరాయిన్ సరఫరా చేస్తున్నాడు. డ్రగ్స్‌తో రహస్యంగా నగరానికి వచ్చి కస్టమర్స్‌కు గుట్టుగా విక్రయించి సొమ్ము చేసుకొని వెళ్లిపోతున్నాడు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిఘా పెట్టారు. డీటీఎఫ్ సీఐ సౌజన్య ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన టీమ్ బగ్గ వైన్స్ సమీపంలో హెరాయిన్ విక్రయించడానికి కస్టమర్స్ కోసం ఎదురు చూస్తున్న నిందితుడు ప్రధాన్ గుజ్జర్‌ను పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న 17 గ్రాముల హెరాయిన్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బేగంబజార్ పరిధిలో ఉండే బడాబాబులకు ఈ డ్రగ్స్‌ను విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. స్వాధీనం చేసుకున్న హెరాయిన్ విలువ రూ. 3లక్షలు ఉంటుందని ఏఈఎస్ శ్రీనివాసరావు తెలిపారు. హెరాయిన్ పట్టుకున్న టీమ్ సీఐ సౌజన్యతోపాటు ఎస్ఐలు శివకృష్ణ, వెంకటేష్, సత్యనారాయణ, రాజు రవి, శిల్ప, సునీతను డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి అభినందించారు. స్వాధీనం చేసుకున్న హెరాయిన్‌ను, అరెస్టు చేసిన స్మగ్లర్‌ను నారాయణగూడ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.


హెరాయిన్‌తో పట్టుబడ్డ స్మగ్లర్